# త్రిపర్ణ శేఖర్ ను సన్మానించిన ఎమ్మెల్యే నెహ్రూ, జేసి అపూర్వ భరత్

**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2:** జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన త్రిపర్ణ శేఖర్ ను జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరతలు సన్మానించారు. జె.కొత్తూరు గ్రామంలో ఎండాకాలంలో తాగునీటి కొరత ఏర్పడడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వచ్చింది. విషయం తెలుసుకున్న శేఖర్ వెంటనే తన సొంత నిధులు రూ.50వేలుతో నూతిలో పూడికతీత పనులను చేపట్టారు. గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట నుంచి మనుషులను తీసుకువచ్చి బావి పూడికతీత పనులను చేపట్టడం జరిగింది. వారం రోజులపాటు బావిలో పూడిక తీత పనులు చేయించి భూగర్భ జలాలను పెంచడం జరిగింది. దీంతో గ్రామంలో తాగునీటి కొరత తీరింది. గ్రామంలో తాగునీటి కోసం తన వంతు కృషిచేసిన శేఖర్ ను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ సన్మానించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ ఐఏఎస్ బావిలో నీటిని తోడించి స్వయంగా రుచి చూడడం జరిగింది. నీరు చాలా రుచిగా ఉందని భావి అభివృద్ధి పనులకు ప్రణాళిక రచించాలనే అధికారులను ఆదేశించారు. బావి



అభివృద్ధి కొరకు నివేదిక తయారుచేసి అందించాలని అధికారులను కోరారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ నూతి వద్ద వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి గ్రామస్తులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కలెక్టర్ అపూర్వ భరత్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా

# నేటి యువతకు బొడ్డేటి అప్పారావును స్ఫూర్తిగా తీసుకోవాలి.

-జగ్గంపేట నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి పాటంశెట్టి సూర్యచంద్ర.



**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2:** మంచి సమాజం కోసం నిరంతరం శ్రమిస్తున్న కిర్లంపూడి మండలం, పాలెం గ్రామ నివాసి, క్రాంతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బొడ్డేటి అప్పారావు నేటి యువతకు ఆదర్శప్రాయుడని పాటంశెట్టి సూర్యచంద్ర కొనియాడారు ?బొడ్డేటి అప్పారావు జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనను సూర్యచంద్ర ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ,అప్పారావు తన పుట్టినరోజున 28వ సారి రక్తదానం చేయడం ఆయన సామాజిక బాధ్యతకు, సేవానిరతికి నిదర్శనమని ప్రశంసించారు.ఒకవైపు సామాజిక సేవ చేస్తూనే, మరోవైపు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన నిరంతరం తపన పడుతుంటారని పేర్కొన్నారు.?గ్రామాల్లోని, మండలంలోని ప్రజా సమస్యలను స్వయంగా గుర్తించి, వాటి పరిష్కారం కోసం సంబంధిత ప్రభుత్వ అధికారుల వద్దకు వెళ్లి,సమస్యల తీవ్రతను వివరించి వాటిని పరిష్కరించే వరకు అప్పారావు చేసే నిరంతర ప్రయత్నాలు ఎంతో అభినందనీయమని సూర్యచంద్ర కొనియాడారు. సమాజ హితం కోరే ఇలాంటి వ్యక్తులను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని సూర్యచంద్ర కోరారు.

# సింహాద్రిరాజు కాలువ పూడికతీత తీయాలని రైతులు ఆందోళన.



- కిర్లంపూడి నీటిపారుదల శాఖ కార్యాలయందు రైతుల ధర్నా

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2:** కాకినాడ జిల్లా పిఠాపురం మండలం పి.రాయవరం,తిమ్మాపురం, బి. కొత్తూరు, పి. దొంతమూరు, వెల్దుర్తి గ్రామాలకు సంబంధించిన సుమారు 200 రైతులు గురువారం కిర్లంపూడి ఇరిగేషన్ కార్యాలయం వద్దకు చేరుకుని తమ గ్రామాల పరిధిలోని రైతులకు పంట పొలాలకు కిర్లంపూడి మీదుగా సాగునూరు ప్రవీంచే సింహాద్రి కాలవ పూడిక తీయకపోవడం వల్ల గత కొన్ని సంవత్సరాల నుండి పూడికి పోయి ఆక్రమణకు గురై ఉందని వెంటనే పూడిక మరియు ఆక్రమణలు తొలగించాలని కోరుతూ కిర్లంపూడి ఇరిగేషన్ కార్యాలయం ముందు కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. అనంతరం పూడికి పోయిన సింహాద్రి రాజు కాలువను 5 గ్రామాల రైతులు పరిశీలించి అధికారులు మరియు కింద స్థాయి సిబ్బంది తీరును తప్పుపట్టారు. అనంతరం రైతులు మాట్లాడుతూ కాలువకు శివారు గ్రామాలు కావడంతో తమ పొలాలకు నీరు సమృద్ధిగా రావడం లేదని ఎన్నో ఏళ్లుగా మూసుకుపోయిన పోయిన ఈ కాలువపూడికన తొలగించాలని రైతులు డిమాండ్ చేశారు. పూర్తిగా గ్రామస్తులు డంపింగ్ యార్డ్ గా మారిపోయి పెంటను వేసి పూడ్చి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . కాలువలో పూడిక ను పూర్తిగా తొలగించని పక్షంలో కిర్లంపూడి ఇరిగేషన్ కార్యాలయం ముందు మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి రాయవరం నీటి సంఘం అధ్యక్షులు కాలపురెడ్డి కృష్ణ, పి దొంతమూరు నీటి సంఘం అధ్యక్షులు రాజ్యాంగం రామచంద్రరావు, పోసిన చలపతిరావు, ముమ్మీ న రమణ, రాజ్యాంగం కనకం, పోతంశెట్టి చక్రబాబు, పోకనాటి వీరబాబు, బెజవాడ వీరబాబు, వేసం సతీష్ కుమార్,గుండ్ర రామలింగేశ్వరరావు ,మల్లబాలరాజు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధికి సొంత ఆదాయ వనరులే బలమైన పునాది



**కోలంక గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్**

**కాజులూరు, పెన్ పవర్,జూలై 2:** గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధికి సొంత ఆదాయ వనరులు కీలకమని కోలంక గ్రామ పంచాయతీ కార్యదర్శి పి. సుధాకర్ అన్నారు. గురువారం కాజులూరు మండలం కోలంక గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన వి.బి.జి. రామ్‌జీ గ్రామసభలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా గ్రామాభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై గ్రామస్థులతో విస్తృతంగా చర్చించారు. పంచాయతీకి సొంత ఆదాయం పెరిగితేనే రహదారులు,పారిశుద్ధ్యం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టే అవకాశం ఉంటుందని సుధాకర్ తెలిపారు. గ్రామ ప్రజలు ఇంటి పన్నులు, నీటి పన్నులు తదితర బకాయిలను సకాలంలో చెల్లించి పంచాయతీ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామసభలో గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, పలు ప్రాంతాల్లో సరైన నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమస్యను అత్యవసరంగా పరిష్కరించి తగిన తాగునీటి సౌకర్యం కల్పించాలని కోరారు.గ్రామస్థులు ప్రస్తావించిన సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ గ్రామసభలో కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా నరసింహానాయుడు, జనసేన మండల అధ్యక్షులు బొండా వెంకన్న, గుబ్బల నాగరాజు,పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు, ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ముద్రగడ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అంబటి రాంబాబు,తోట త్రిమూర్తులు.కరణం ధర్మశ్రీ.తదితరులు.






**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2:** హైదరాబాద్‌లోని సింధు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పొలిటికల్ అడ్వైజర్ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభంను మాజీ మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, చోడవరం మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ రాష్ట్ర వైసిపి కార్యదర్శి తోట రామకృష్ణ పలువురు వైసిపి నాయకులు గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు.ముద్రగడ ఆరోగ్య పరిస్థితిని అక్కడే ఉన్న ఆయన కుమారుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంచార్జి ముద్రగడ గిరిబాబును అడిగి తెలుసుకున్నారు.ముద్రగడ పద్మనాభం త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని అంబటి రాంబాబు, తోట త్రిమూర్తులు, కరణం ధర్మశ్రీ తోట రామకృష్ణ ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఉపాధి శ్రామికుల సంక్షేమమే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం.



-ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా.

**కిర్లంపూడి/ప్రత్తిపాడు,పెన్ పవర్, జూలై 2:** ఉపాధి శ్రామికుల సంక్షేమమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు. ప్రత్తిపాడు మండలం,ధర్మవరం గ్రామంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహిస్తున్న వికసిత్ భారత్ జి రామ్ జి పథకాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభరాజా గురువారం లాంచనంగా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వరుపుల సత్యప్రభరాజా మాట్లాడుతూ శ్రామికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఉపాధి హామీ పథకానికి బదులుగా వికసిత్ భారత రాంజీ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి శ్రామికులకు 125 రోజులు పని కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయ పనులు లేని సమయంలో కూడా పనులు కల్పించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఖాదీ, మరియు పరిశ్రమల శాఖ వైస్ చైర్మన్ కొమ్ముల కన్నబాబు,యాళ్ల జగదీశ్, ఇంధన యేసు బాబు, బొల్లు కొండబాబు,దాట్ల అప్పన్నబాబు,సింగిలిదేవి సత్తిరాజు, ఎంపిడిఓ ఎం వి ఆర్ కుమార్ బాబు వ్యవసాయ శాఖ ఏ ఓ జోకా అమృత, వికసిత్ భారత జి రామ్ జి సిబ్బంది మండలంలోని పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.






# జనసేన పార్టీలో చేరేందుకు చదలవాడ బాబి దంపతుల దరఖాస్తు.




- పవన్ కళ్యాణ్ ఆశయాలే తమ నిర్ణయానికి ప్రేరణ అన్న బాబీ దంపతులు.
- జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు,నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో దరఖాస్తు



**కిర్లంపూడి,పెన్ పవర్, జూలై 2:** కిర్లంపూడి సొసైటీ మాజీ అధ్యక్షుడు,సీనియర్ రాజకీయ నాయకుడు చదలవాడ బాబి,ఆయన సతీమణి మహాలక్ష్మి జనసేన పార్టీలో చేరేందుకు దరఖాస్తు సమర్పించారు.కాకినాడలో జనసేన సమాచార సారథుల కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ సామినేని ఉదయభానుకు జిల్లా జనసేన అధ్యక్షుడు తుమ్మల బాబు,జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ సమక్షంలో దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా చదలవాడ బాబి మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయాలు,పార్టీ సిద్ధాంతాలు తమను ఆకట్టుకున్నాయని తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్న జనసేనలో భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో పార్టీలో చేరికకు దరఖాస్తు చేసినట్లు చెప్పారు. జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, జగ్గంపేట నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ జనసేన సిద్ధాంతాలను విశ్వసిస్తూ వివిధ వర్గాలకు చెందిన నాయకులు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జోకా శ్రీనివాస్,కమిటీ సభ్యులు తలపంటి బుజ్జి, చిక్కాల కల్కిభగవాన్, యల్లపు శివ తదితరులు పాల్గొన్నారు

## ముద్రగడ సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి.

- కిర్లంపూడి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శివాలయంలో ప్రత్యేక పూజలు.






**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై 2:** హైదరాబాద్ సింధు హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి,రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మండల కేంద్రమైన కిర్లంపూడిలో ఉన్న ఉమా వైద్యనాథేశ్వర స్వామి ఆలయంలో కిర్లంపూడి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జగపతినగరం మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు నైదాన బాబ్జి, మండల బిజెపి అధ్యక్షుడు శరకణం రాజబాబు మాట్లాడుతూ తమ అభిమాన నాయకుడు, ప్రజల మనిషి,హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుచున్న ముద్రగడ పద్మనాభం సంపూర్ణ ఆరోగ్యంతో రావడమే కాకుండా, ప్రజలకు సేవ చేసేందుకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి ఆ భగవంతున్ని కోరి ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ గౌరవ అధ్యక్షులు పెంటకోట మూర్తి, సభ్యులు గోడే శేఖర్, దాడి పెదబుజ్జి,శరకణం తాతాజీ, పెనగంటి గోవిందు, డాక్టర్ మహేష్, డాక్టర్ రాంబాబు, నూకరాజు,వి సత్తిబాబు, త్రిమూర్తులు, పి రాంబాబు, యు అప్పారావు, పి సాయిబాబు పలువురు వాకర్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మావిగన్, మా విధానం గన్ కల్చర్ పేరుతో జగన్ రాక్షస పాలనకు తెరలేపే కుట్ర

ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2:** జగ్గంపేట రావులమ్మ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. అమరావతిని పార్లమెంట్, రాష్ట్రపతి రాజధానిగా ప్రకటిస్తే, జగన్ మళ్లీ "మావిగన్" పేరుతో గన్ కల్చర్ తీసుకొస్తానని బెదిరిస్తున్నాడు. ఇది రాష్ట్రాన్ని అరాచకంలోకి నెట్టే కుట్ర. రాష్ట్ర రాజధానిగా అమరావతిని చట్టబద్ధత చేయటం జరిగిందని ఇది మార్చడం జరగదని నెహ్రూ అన్నారు. 2024 ఎన్నికల్లో 3 రాజధానుల నినాదంతో ప్రజలు వైసీపీని 11 సీట్లకు పరిమితం చేశారు. ఇప్పటికైనా జగన్ గుణపాఠం నేర్చుకోలేదు. చంద్రబాబు 23 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాడు. విశాఖ గూగుల్ డేటా సెంటర్, నక్కపల్లి స్టీల్ ప్లాంట్, కాకినాడ గ్రీన్ ఎనర్జీ సెంటర్ కళ్లకు కనపడటం లేదా. అబద్ధాలు మాట్లాడటం మానుకో. సాయి కృష్ణ మృతిపై సీఎం వెంటనే సిట్ వేసి, సీఐ, పోలీసులను సస్పెండ్ చేసి జైలుకు పంపాడు. జగన్ పాలనలో మాస్క్ అడిగిన డాక్టర్ సుధాకర్‌ను చంపిన వారికి ప్రమోషన్లు ఇచ్చారు. అచ్చెన్నాయుడు అక్రమ అరెస్ట్, చంద్రబాబు ఇంటిపై దాడి చేసిన జోగి రమేష్‌కు మంత్రి పదవి. ఇదేనా నీ న్యాయం. గురివింద తన కింద నలుపు చూడనట్లు, 5 ఏళ్ల రాక్షస పాలన జగన్‌కు కనపడదు. రాజశేఖర్ రెడ్డిని చూసైనా, చంద్రబాబు పాలన చూసైనా విషయ పరిజ్ఞానం తెచ్చుకో. నువ్వు మళ్లీ సీఎం కాలేవు. కనీసం పార్టీ అధ్యక్షుడిగా పార్టీని నడపాలన్నా ఈ విమర్శలు గుర్తుంచుకో. జగన్ "మావిగన్" నినాదం రాష్ట్రానికి ప్రమాదకరం. ప్రజలు గన్ కల్చర్ కాదు, డెవలప్‌మెంట్ కల్చర్ కోరుకుంటున్నారు అని జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి కన్నబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ బాబు, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎస్ వి ఎస్ అప్పలరాజు, రాష్ట్ర ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేఖా బుల్లి రాజు, జిల్లా టిడిపి దివ్యాంగుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి సర్వసిద్ధి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.ు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినవారిని అరెస్టు చేయాలి

**జనసేన నాయకులు డిమాండ్**

**అంబాజీపేట, పెన్ పవర్, జూలై 2:** ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలపై నిరసన తెలిపి వారని అరెస్ట్ చేయాలని జనసేన పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి వైసిపి కొంతమంది పేటీఎం బ్యాచ్ గా ఏర్పడిన వ్యక్తులు ఒకరైన కాకినాడ చెందిన బొజ్జ ఐశ్వయ్య అనే మహిళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జనసేన నాయకులు ఉన్నారు. మండలం జనసేన పార్టీ కమిటీ ఆధ్వర్యంలో అంబాజిపేట పోలీస్ స్టేషన్లో బొజ్జ ఐశ్వర్య అనే ఆమె వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలని ఎస్సై ఫిర్యాదు అందచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నుంచి వైసిపి కొంతమంది బ్యాచ్ గా ఏర్పడిన వ్యక్తులు ఒకరైన కాకినాడ చెందిన బొజ్జ ఐశ్వయ్య అనే మహిళపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలపై నిరసనచేసారు. ఆమెను వెంటనే అరెస్ట్ చేయాలని ప్రధాన డిమాండ్ చేసారు . ఈ కార్యక్రమంలో శిరిగినీడి వెంకటేశ్వరరావు



సుంకర బాలాజీ, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, దొమ్మేటి సాయికృష్ణ, కొర్లపాటి ఢిల్లీ, ములపర్తి రమేష్ , వంగా చిన్నా, మట్టా వెంకటేశ్వరరావు, కొప్పినీడి సాయి సూర్య, కొటిపల్లి శ్రీ ను కానూరి బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

## వీబీ-గ్రామ్ జీ ప్రారంభించిన రాష్ట్ర డైరెక్టర్ పోతుల మోహనరావు





**గండేపల్లి,పెన్ పవర్,జూలై 02:** గండేపల్లి మండలం సింగరం పాలెం గ్రామంలో వికసిత్ భారత్ -- గ్రామీణ్ రోజ్‌గార్ ఒ ఆజీవికా మిషన్ ను ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన సందర్భంగా రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు మాట్లాడారు.

భారత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఈ పథకాన్ని తీసుకొచ్చాయి. ఈ రోజు సింగరం పాలెంలో ప్రారంభించాం. అదే సమయంలో జగ్గంపేట మండలం రాజపూడిలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రారంభించారు. అని అన్నారు.

జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఈ పథకంపై విస్తృతంగా అవగాహన కల్పిస్తాం. ప్రతి గ్రామంలో ఉపాధి కూలీలు, రైతులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఉపాధి సిబ్బంది, అధికారులు అందరూ కలిసి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు.

వీబీ-గ్రామ్ జీ దేనికోసం, ఎలా అమలు చేస్తామో ప్రజలకు పూర్తిగా చెప్తాం. ప్రతి గ్రామంలో ఏ పనులు అవసరమో గుర్తించి ఆ వివరాలు ప్రజల ముందు పెడతాం. గుర్తించిన పనుల్లో ఒక పనిని ప్రతీకాత్మకంగా ప్రారంభిస్తాం.

జూన్ 30తో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఆన్‌లైన్ ప్రక్రియ ఆగిపోయింది. జూలై 1 నుంచి వీబీ-గ్రామ్ జీ కిందనే పనులు చేస్తాం.

ఈ పథకంతో ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 125 రోజుల పని ఇస్తాం. పంటల సీజన్ వచ్చినప్పుడు రైతుకు అవసరం అయితే ఉపాధి పనులు ఆపి వ్యవసాయ పనులకు ప్రాధాన్యత ఇస్తాం.

నీటిని కాపాడుకోవడం, ప్రకృతి వనరులు పెంచడం, ఊర్లో సౌకర్యాలు కల్పించడం, ఉపాధి మార్గాలు పెంచడం, వరదలు, కరువు లాంటి వాటిని తట్టుకునేందుకు మొత్తం 318 రకాల పనులు చేసుకోవచ్చు. కేవలం కూలీ పని కాదు, గ్రామంలో జీవనోపాధి పెరగడమే మన లక్ష్యం.

ప్రజలంతా కలిసి వస్తేనే గ్రామం బాగుపడుతుంది. గ్రామం బాగుపడితే రాష్ట్రం బాగుపడుతుంది. రాష్ట్రం బాగుపడితే దేశం బాగుపడుతుంది. అందరం కలిసి పని చేద్దాం.కార్యక్రమంలోఎండీఓ హరికృష్ణ ఏపీఓ, కృష్ణంరాజు, ఈసీ రమేష్,ఉమా,ఎ. నాగేశ్వరరావు, ఎ. సుదర్శనరావు, బి. చంద్రరావు, ఎ. దీపు, బి. చౌదరి, ఎ. రాజా అధిక సంఖ్యలో ఉపాధి కూలీలు అధికారులు పాల్గొన్నారు.

## అధిక మోతాదు భాస్వరం కలిగిన ఎరువు ట్రిపుల్ సూపర్ పాస్ఫేట్




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 2:** అధిక మోతాదు భాస్వరం కలిగిన ఎరువు ట్రిపుల్ సూపర్ పాస్ఫేట్ అని ఏడీఏ జి.శ్రీనివాస్ అన్నారు. గురువారం జగ్గంపేట సొసైటీలో రైతులకు అవగాహన కల్పించారు. వరి, పామాయిల్, మొక్కజొన్న, మిర్చి తదితర పంటలకు డీఏపీ తదితర ఎరువులు రైతులు వాటుతుంటారన్నారు. ప్రస్తుతం గండేపల్లి, జగ్గంపేట, ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాల్లో రైతులకు కావాల్సిన అన్ని ఎరువులు అందుబాటులో ఉంచామన్నారు. రైతులకు బుకింగ్ కూడా రైతు సేవా కేంద్రంలో చేస్తున్నారన్నారు. రైతులకు తక్కువ ఖర్చుతో భాస్వరం లభించే ట్రిపుల్ సూపర్ ఫాస్ఫేట్(46శాతం శాతం భాస్వరం) కూడా జగ్గంపేట సొసైటీలో రూ.1350కు 50కేజీల బస్తా దొరుకుతుందన్నారు. దీంతో 50కేజీల యూరియా(రూ.267) కలిపితే రెండు బస్తాలు 20/20/0 ఎరువుకు సమానమని కానీ 2 బస్తాలు 20/20/0 ఎరువు సుమారు రూ.4300 అవుతుందన్నారు. డీఏపీ లభించక పోయిన ఒక బస్తా టీఎస్పికి 10కిలోల యూరియా కలిపి వాడుకోవచ్చని వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎస్.నరసింహం సిబ్బంది ఉన్నారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా డేగల నాగేంద్ర



**రూ.3 లక్షల సాయం, ప్రతి దుకాణానికి ఫైర్ సేఫ్టీ కిట్ల హామీ**

**ద్రాక్షారామం, పెన్ పవర్, జూలై 2:** రామచంద్రపురం నియోజకవర్గంలోని ద్రాక్షారామం కూరగాయల మార్కెట్‌లో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను జనసేన యువనేత, డీఎన్ఎఫ్ సంస్థ అధినేత డాక్టర్ డేగల నాగేంద్ర గురువారం పరామర్శించారు. బాధితులను కలిసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా డేగల నాగేంద్ర మాట్లాడుతూ, తాను దుబాయిలో ఉన్న సమయంలో అగ్నిప్రమాదం విషయం తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని అన్నారు. స్థానిక వ్యాపారులు ఇలాంటి కష్టాన్ని ఎదుర్కోవడం ఎంతో బాధ కలిగించిందని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలకు తన వంతు సహాయంగా ఇప్పటికే ప్రకటించిన రూ.3 లక్షల ఆర్థిక సాయాన్ని త్వరలోనే అందజేస్తానని హామీ ఇచ్చారు.రైతులకు, వ్యాపారులకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందుండి అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. అగ్నిప్రమాదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు నూతనంగా నిర్మించనున్న మార్కెట్‌లో ప్రతి దుకాణానికి ఫైర్ సేఫ్టీ కిట్లు ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. వ్యాపారుల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు.వ్యాపారులు డేగల నాగేంద్రకు తమ సమస్యలను వివరించగా, ఆయన వారికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా సహకరిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ద్రాక్షారామం కూరగాయల మార్కెట్ అధ్యక్షుడు అల్లం సుబ్బారావు, మిర్చి--మసాలా షాపుల అధ్యక్షుడు గుండుబోగుల విజయ భాస్కర్,దునే రామ్మోహనరావు, అడపా రాంప్రసాద్, పబ్బినీడి వాసు, పడాల వెంకటకృష్ణారెడ్డి, యాళ్ల లక్ష్మణ్, సాదా స్వరూప్, యాళ్ల శేఖర్, యాళ్ల సుధీర్, జనసేన నాయకులు, కార్యకర్తలు, మార్కెట్ వ్యాపారులు పాల్గొన్నారు.

## గండేపల్లిలో స్పౌస్ పెన్షన్లు పంపిణీ





**గండేపల్లి, పెన్ పవర్, జూలై0 2:** గండేపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పెన్షన్ దారుల స్పౌస్ పెన్షన్లను వారి భార్యలకు అందజేశారు

నాళం సింహాద్రి పెన్షన్ ను భార్య నాళం అర్జునుకు, కందుకూరి సత్యనారాయణ పెన్షన్ ను భార్య కందుకూరి మరియమ్మకు గ్రామ టీడీపీ అధ్యక్షులు బొల్లంరెడ్డి రామకృష్ణ పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ సంక్షేమ కార్యక్రమాలు అమలు పరచడం ముందుంటున్నారని భర్త మరణించిన వెంటనే స్పౌస్ పెన్షన్లు మంజూరు చేయించి ఆ కుటుంబానికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. రెండేళ్ల సుపరిపాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ప్రజలకు అందిస్తూ వికసిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో పైల వెంకన్న, కందుకూరు సుబ్బారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి, డిజిటల్ ఆపరేటర్ గంగాభవాని పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

